Regd No. M. 3289 విడిపత్రిక అణా Regd No. N. 45

గోలకొండపత్రిక

10-5-1937

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 10245 మే ౧౦ వ తేది ౧౯౩౭ సోమవారము అర్ధసం॥ చందా ౩

తూపుబజారు, హైద్రాబాదు - దక్కన్.

సంపుటము ౧౨ శా. శ. ౧౮౫౯ — శ్రీ ఈశ్వర సం॥ వైశాఖ శు॥ ౦౦ సోమవారము. — ౧౨ తీరు ౧౩౪౬ ఫ. సంచిక ౧

నిజాము రాష్ట్ర కవులు

ముడుంబ లక్ష్మణాచార్యులు

(శేషాద్రిరమణకవులు)

శ్రీవత్సగోత్రుడును రామానుజాచార్యుల కుమారుడునునగు ముడుంబ లక్ష్మణాచార్యకవి [illegible] అను పద్యకావ్యమును రచించి శ్రీరామచంద్రునకు అంకితము గావించెను. ఈ కావ్యము [illegible] పరిమితిగల కృతి [illegible] గ్రంథము. కవి చతుర్విధ కవితా ప్రావీణ్యము గలవాడు గాన అందుండు చిత్ర,గర్భ,బంధ కవిత్వపద్యములను సైతము చెప్పినాడు. ఎన్నడో బాల్యమున నీకవిగ్రంథమును యాదృచ్ఛికముగా గాంచియుండుటచే గవిని గూర్చిన వివరములు నిజాంరాష్ట్రకవులపట్టికలో విశేషించి [illegible] వీలులేకపోయెను. ఆంధ్రవిశ్వవిద్యాలయము కొలకు గ్రంథములు సమకూర్చు సందర్భమున [illegible] గవి వ్రాసిన లక్ష్మణాపరిణయ [illegible] లభించినవి. కవి సమాచారమే వాని నొసంగిన వారికి కృతజ్ఞులము.

లక్ష్మణాపరిణయము ౧౯౧౭ లో బెజవాడ వాణీప్రెస్సులో ముద్రింపబడెను. ముద్రితగ్రంథమును జూచినదానిబట్టి కవిచరిత్రము తెలిసి నంతవఱకు వ్యాస రూపముగ ప్రకటించితిని. [illegible] నిజాంరాష్ట్రమునగల ఉత్తమ కవియొకడు [illegible] లోకుల దృష్టిలో నికి వచ్చుననితలంచి ఈవ్యాసము వ్రాయుచుంటిమి. లక్ష్మణాచార్యకవి [illegible] అస్థానకవులు. [illegible] సంవత్సరములక్రిందట [illegible] పరమపదించిరి. ఈకవి వ్రాసిన [illegible] స్తోత్రములు గేయములు సెక్కులు [illegible] లో నున్నవి. కవికుమారులు లక్ష్మణాపరిణయమునకు వ్యాఖ్యానము వ్రాయుచుంటిమని [illegible] ప్రకటించినట్లు తెలియదు.

ఈకవి [illegible] వారసింహాచార్యులుగారు చంపూభారతమును తెలుగున పద్యకావ్యము గారచించినట్లు లక్ష్మణాపరిణయములో నీక్రిందివిధముగా జెప్పబడియున్నది.

సీ॥ [illegible] వంశమందవతరించి
అతులిత ద్రావిడాంధ్ర సంస్కృత
[illegible] అందు

[illegible] భారత చంపుకావ్యము
మగ రచించిన నారసింహ గురుగారు

ఈ చంపూభారతము తెలిగించిన నరసింహాచార్యకవి [illegible] గ్రంథమేమూ [illegible] తెలియుట లేదు. [illegible] గ్రంథమును [illegible] ప్రయత్నించుచుంటిమి.

లక్ష్మణాచార్యులు ప్రబంధరచనమున [illegible] ఇష్టదైవమగు వేదాద్రి నారసింహమూర్తి ప్రత్యక్షమై తనకంకితముగ [illegible] రచింపుమన్నట్లు కవిచెప్పుకొనెను. అంతియుగాని [illegible] సంస్థానములతో తనకు గల సంబంధమును సూచింపలేదు. కవి [illegible] లక్ష్మణాపరిణయమును [illegible] రచించెను. "రసికనికరంబునకు శ్రావ్యంబు [illegible] దివ్యాశ్వసనకావ్య కన్యకాతిలకంబు, [illegible]

[illegible] కవితా నిరంతర, తుకవిజన [illegible] లోనగు విశేషణము [illegible] సహాకారములు కొన్నొప్పు. ఈకావ్యమునకే వంద [illegible] నామాంతరమున్నటుల గద్యములవలన తెలియుచున్నది. ఈకవికి సమకాలికుడును [illegible] అనంతాచార్యులవారు ఆధీత సర్వశాస్త్రసంపన్నులు. వీరును [illegible] రాజావారి యాస్థానమునందుండి సంస్కృతమున రామాయణచంపువును రచించిరి. దానికవి దత్తపుత్రులగు నరసింహాచార్యులు గారు వ్యాఖ్యానము వ్రాసి ముద్రింపజేసిరి. గ్రంథకర్తయు వ్యాఖ్యాతయు [illegible] గాంచుటయే [illegible] ముద్రితగ్రంథములు లభించుటయే దుస్తరముగానున్నది. స్వయముగా గవులై లలితశబ్దాభిమానులై సంస్కృతాంధ్ర సాహిత్యములను పోషణమొనరించి భాషాలోకమున శాశ్వతస్థాయియగు [illegible].

లక్ష్మణాచార్యులు కవితాధారల నిర్ఘోషము, పదాడంబరము హెచ్చు వర్ణనములలో ప్రాచీన కవుల భావములకనుకరణము విశేషించి కలదు. కథాశిల్పమునందు నూత్నదనము లేక కేవలము ప్రబంధముగను [illegible] కావ్యములలో లక్ష్మణాపరిణయము చేరదగినదిగా నున్నది — లాక్షణికకవిపద్ధములగు [illegible] సైతము [illegible] కాగలవు. [illegible] సవిడదియలవలను [illegible] జామువలదుకొందు [illegible] జాముపందు [illegible] అప్రయోగించెను — [illegible] మొదలగు [illegible] వ్యాకరణవిరుద్ధప్రయోగములు [illegible] కావ్యమునను [illegible] ప్రబంధమార్గములగు అష్టాదశవర్ణనములకు గవి [illegible] కథాంశమును మిగుల సంక్షిప్తీకరించెను — కవితాశైలి తెలియుటకై రెండుపద్యములు మాత్రము దాహరింతుము.

శా॥ నారీకన్యను తెల్పవే ముదమునిం దక్షా
సుక్షేత్రభూం
[illegible] రాజిల్లెడు వందనందనుడు
[illegible] ప్రధానుండు స
[illegible] సన్ను వేగయుకొనం
గాం [illegible] నున్న వాం
డో [illegible] పండ్య్యలుండిరని
[illegible] మెట్లున్న దో॥

చం॥ చకితమృగంబులందిటను
చాలవలగ్నము గాంచిసింగము
[illegible]
యుగ్మలిముగళ [illegible]
[illegible]
[illegible]
పకమున [illegible]
పంక్తులు తేటల [illegible].

రైతుల ఋణభారము

"ఒక రైతు"

మిర్యాలగూడెం తాలూకా రయితుల ఋణభారం ఒకమహాసమస్యగానుండెను. [illegible] న్యాయమగుపద్ధతి నాగుచు [illegible]. నాగుపల్ల ౫ సంవత్సరములలో పండినపంటయంతయు ఋణదాతలవశపరచినను ఋణవిమోచనము కాక [illegible] ఋణాభివృద్ధి జరిగి ప్రస్తుతంబున రైతులు [illegible] నాగర్ప [illegible] గురగుచున్నారు. దయామయులగు మన ప్రభుత్వమువారు రైతులను ఋణవిముక్తులను చేయుటకై ఒక కమిటీని యేర్పరచినను, దానివల్ల ఫలితము మాత్రము యింతవరకు కన్పించలేదు. రైతు ఆక్రమ్యయమును చేయుటవల్ల ఋణగ్రస్తుడయ్యెనని కొందరంటున్నారేకాని నిర్బంధముగా ఋణగ్రస్తులగుటకు దుర్భరములగు నాన్యాయము [illegible] నాగుఅని యెక్కడి [illegible] తెలియగలదు. రమారమి [illegible] సంవత్సరములలో సాధారణ నాగు పుట్టికి [illegible] పంతు ఋణము పెరుగుచున్నది. ఈ నాగుపద్ధతి సాధారణపరిస్థితులలో జరుగుచుండెను. మరియు [illegible] పడినను. లేక ధాన్యముధర హెచ్చుగానున్న సమయములలో పుట్టికి [illegible] పుట్టి [illegible] నాగుకూడకలదు. [illegible] నాగు ఆ సాల్పైకి మొదలగు సంవత్సరములలో భూమి గిర్వి మొదలగు [illegible] అక్రమములు జరుగుచుండును. [illegible] పరిస్థితులను స్వయముగా ప్రభుత్వమువారు నిర్ణయించుకొనిజాలరు కావున దయామయులగు ప్రభుత్వము వారు ఋణదాతలయొక్క ఖాతాల పరిశీలించినచో అనేకనూతనాంశములు బోధపడగలవు.

ఉ ౧౯౦	మొదటిసంవత్సరము
౦|౧	అదినాగు
౧|౧	మొత్తము
౦|౦౯౮	తాదినాగు
౧||౧౯౮	రెండవ సంవత్సరము
౧|౮|—౫||	అదినాగు
౨౯|[illegible]	
౦|౩|౯|౩||	తాదినాగు
౨|౩|౪|౦	మూడవ సంవత్సరము
౦||౮||—౫||	అదినాగు
౩|౯|౩|—౫||	
౦|—౫||౩||	తాదినాగు
౩||౦|౯|౧	నాల్గవసంవత్సరము
౧|౯—౫|||౦|	అదినాగు
౪||౩|౪—౨|౦	
౦||౮|౪—౨౯	తాదినాగు
౫||౩||౮|	అయిదవ సంవత్సరము
౧|౪|౦||—౫||	అదినాగు
౭		౮	౧౪	
౧||౦|౪—౫||	తాదినాగు
౯||౯౮౯	మొత్తము అయిదవసంవత్సరాంతమునకు.

ఈవిధముగా ప్రతిసంవత్సరము వృద్ధిజరుగును.

ఈసంవత్సరము [illegible] ఈసంవత్సరము [illegible] నాగు వసూలు చేయుట ఆరంభింపబడినది. ముందువలె [illegible] పెట్టుచుండుటలే కాని, దరిద్రదేవత ముంగు [illegible] ఆవేశించుటచే రైతులు [illegible] కిందపుడుకు [illegible] విక్రయించుకొనుచున్నారు. భావి పరిస్థితులనెట్లుండిననుయ రైతులు మాత్రము [illegible] ప్రస్తుత పరిస్థితులను బట్టి [illegible] దొరకగలదని తోచుచున్నది. కాపాడుభారమెవ్వరిదో తోచదు.

౧ [illegible] ప్రస్తుతమునుండి [illegible] పశువులులేకయు [illegible] తొలగించినలగ [illegible] కాలమున [illegible] రైతులు [illegible] పుట్టికి [illegible] చేయుచున్నారు. [illegible] పుట్టికి [illegible].

౨ [illegible] చేయుటలేదు [illegible] పుట్టికి [illegible] నాగుతోడ తెచ్చుకొన్నారు.

౩ [illegible] భూమిని [illegible] పశువులుగల [illegible] తీసుకొనుచున్నారు. మరియు [illegible] గాపలించరి [illegible] నాట [illegible] కూలి [illegible] చేయుచున్నారు.

౪ పశువులులేనివారు [illegible] పంటకొని [illegible] తెచ్చుచున్నారు.

[illegible] తీరువ [illegible] దిక్కులలో [illegible] కులేకుగుదురో యని తోచుచున్నది.

కావున ప్రభుత్వ వ్యవసాయశాఖవారు [illegible] ని మొదలగు సహాయమును పరపిసంఘములు వారు ధనసహాయమును చేసి రైతులను రక్షింపుటకు పూనుకొనినచో రైతులు జన్మమునకు మేలు అనుభవింపగలరు.

మా చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేనిచో జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

నో:— చందానంబరు తమకుపంపుపత్రిక పైన యుండును.



జిట్ట ఈదులను కొట్టుకొనుటకు హక్కు

రైతులకు సంపాదించుట అవసరము

మహారాజశ్రీ కొండా వెంకటరంగారెడ్డి
ఆంధ్ర మహాసభాధ్యక్షులవారి
దివ్యసముఖములోకి

ఆర్యా!

రైతు శ్రేయస్సే తమ శ్రేయస్సుగా నెంచి సతతము రైతు సేవాభిలాషులైయున్న మీకు నిజాం రాష్ట్రాంధ్రరైతు లోకము-ముఖ్యముగా కృతజ్ఞత తెలిపినచో అతిశయోక్తి కాజాలదు. కర్షకాభీష్టములగు కొన్ని ఈ సమస్యలను నిజాం రాష్ట్ర శాసన సభలో చర్చించు అవకాశము నొసగుటకు తమచే ప్రవేశపెట్టబడిన చిత్తుశాసనములు రైతుల కెంతేని లాభదాయకములు. అట్టి శాసనములు ప్రభుత్వమువారు అంగీకరించినచో, మీరు కర్షకకోటికి మహోపకారము నొనర్చినవారగుదురు. మీరు ప్రవేశపెట్టిన చట్టములు భూవ్యాదాయ శాసనము, రుసూమ్ అదాలతు మొదలగు శాసనములు రైతుకు సంబంధించినవే. మాలగుజారి శాసనమందు ఈతచెట్లు సర్కారువారి ఆస్తియని భావించబడును. అనుపదమును సవరించి రైతు ఆస్తిగా పరిగణించుటకు సవరణ తెచ్చినందున మా రైతు బృందమునకు అమితసంతోషము కలిగినది మీ కృషి ఫలించగలదని మేము భగవంతుని ప్రార్థించెదము. మీరు ఈ మధ్య స్వంత ప్రయత్నములతో ఆంధ్రదేశమునందు పర్యటన మొనర్చి గ్రంథాలయములను వీక్షించి తమ అమూల్యాభిమానము చూపి ఆంధ్రులకు ఆదర్శపురుషులైరి.

ప్రస్తుతము మీ దృష్టికి తీసుకొనివచ్చుటకు ఈ క్రింది విషయమును వ్రాయుచున్నాను. అదేమనగా నిజాం రాష్ట్రమందు వివిధజిల్లాలలో రైతులపొలములయందు, జిట్టఈదులు అనువృక్షములు మిక్కి[illegible] లు, వేలు, లక్షలు వ్యాపించి, రైతులకు [illegible] నష్టము కలుగుచున్నది. జిట్టఈదుల వలన రైతులకుగాని, రాజ్యమునకుగాని యేమి లాభము లేకపోగా రైతులకు అపరిమితమగు నష్టము కలుగుచున్నది. ఎకరముల కొలది భూములలో వ్యాపించి పశువులు మేయుటకుగాని, సేద్యపరచుటకుగాని ఉపయోగపడక భూములు నిరుపయోగములగుచున్నవి. జిట్టఈదులనుండి కల్లుగాని, తదితర పానీయముగాని తీసినట్లు భూతి వర్తమాన కాలములందుకూడా యెవరెరుంగరనియే చెప్పవచ్చును. ఇట్టి నిరుపయోగమైనట్టియు, ప్రజలకు ప్రభుత్వమునకుకూడా లాభకరము కానటువంటియు జిట్టఈదుల చెట్లనునరకుకొనుటకు రైతుకు హక్కులేదు. జిట్టఈదులు పనికిరానివైనను ఆబ్కారీ ఉద్యోగులు జాగ్రత్తగా మొదలగువారు చెట్లను తీయుటకు కూడా ప్రజలాటంక మొనర్చెదరు. దరఖాస్తుపెనసైనా కొట్టుకొనుటకు సెలవు యిప్పించెదరనిన జిట్టఈదుల వనములో గ్రహచారము చాలక వక పెద్ద ఈత చెట్టువున్నా సెలవుసున్న. వక్క పెద్ద ఈదును గురించి రైతు తనపొలమంతా జిట్టఈదులతో నిండియుంచవలసినదే. క్రిందినుంచి పైవరకు మాపరకు కొర్రవాయి చేసినను ఫలితము శూన్యమే యగును. కొర్రవాయి చేయుటకు అధికవ్యయము అవసరము. మద్రాసు నిజసంప్రకారము పెద్దఈదుల కేయే మైన హక్కు గలుగునేమోనని యూహించు నికాలమందు కనీసము జిట్టఈదులనైనా సెలవుపొందకుండా కొట్టుకొనుటకు అనుమతి దయచేయగలందులకు మీరు మాల్ గుజారి మహకమా కార్యదర్శి (కొష్టకరారగారికి వ్రాసి దయామయులగు ప్రభుత్వమువారు రైతులక్షేమమును విచారించి హుకుం దయచేయగలరనితమ నమ్మి (కొష్టకరారగారికి వ్రాయగలందులకు మిమ్ము ప్రార్థించుచున్నారు.

చిత్తగించగలరు.

ఇట్లు రైతు శ్రేయోభిలాషి
చావా వీరభద్రచౌదరి.

కన్యకాపరమేశ్వరీ భజనమందిరము, భువనగిరి

గతసంచిక (సం॥౮. ఏప్రేలు ౨౯-౪-౩౭) లో శ్రీకన్యకాపరమేశ్వరీ భజనమందిరము హీనదశలోనున్నదనియు, పెద్దమనుష్యులపట్టింపులేదనియు ఇంకకొన్ని సంగతులు ఎవరో ఒక అభిమాని వ్రాసినారు. కానివారువ్రాసిన అభిప్రాయము మాదిరి శ్రీకన్యకాపరమేశ్వరీ భజనసమాజము హీనదశలోలేక పెద్దమనుష్యుల పట్టింపుచేతనే వృద్ధిదశలోనున్నది. ఈమధ్యనవారు చూడక ఇట్లువ్రాసినట్లు తోచుచున్నది, వారేసంతోషించి సంతోషమైనవార్తయే ప్రకటింతురు. కావున ఇకనైన శ్రీకన్యకాపరమేశ్వరీ భక్తసమాజము నాటి భక్తి భజనలుచూచి సంతోషించగలరు.

భజనపరులగు గంగరాజు నారాయణ[ఉపాధ్యాయులు], పొద్దటూరు రాజయ్య, దుగ్యాల చంద్రయ్య మురారిశెట్టి మల్లయ్యశెట్టిగారి వెంకటేశం, వార్లకంటిరంగయ్యగారు చైత్ర శు॥ సోమవారము భజనలుజరిపి వైశ్యవీధిలోనున్న పెద్దమనుష్యులందరిని భజనసతిగిన సామ్ముగులు ఇప్పించుమనివేడగా నేను పంచాల రాజయ్యగారుకలసి క్రొత్తహార్మోనియము రు ౨౦ లు వెలగలదియిప్పించితిమి. మంచాల విశ్వనాథంగారు తబ్లాలయిప్పించగలవన్నారు. తెల్లంవర్స్యయ్యగారు స్వదేశీజట్టులచే టోపీలుకుట్టించి. దయచేసి రైటుకొరకు దుగ్యాలచంద్రయ్య, యెనిశెట్టి రామకిష్టయ్య శెట్టిగారి వెంకటేశముగార్ల సహాయ్యముచే చందాఏర్పాటుచేసిరి. వసూలు కాగానే రైటుఖరీదు చేయగలరు. అల్లాడి మల్లయ్యగారు భజనపరులందరు భజనచేసే తాళములు దయచేయగలవనిచెప్పిరి. కరిపె వర్స్యజిగారికొమారుడగు నారాయణగారు పతాకము నొసంగిరి.

ఇట్లు
కాచం శివ్వయ్యగుప్త అధ్యక్షుడు
శ్రీ కన్యకాపరమేశ్వరీ
భజనసమాజము (భువనగిరి)

ఆంధ్రభాషా సేవామండలి

హన్మకొండ తెలుగుదేశమునకు ప్రాముఖ్యమైనకేంద్రము. ఈప్రదేశమునకుచుట్టు మట్టెవాడ, రంగశాయిపేట, మడికొండ, హసనుపర్తి, మొదలగుగ్రామములలో పండితులుకవులు, ఎందరో ఉందురు. నిజము[illegible]వీరందరును, మరియు ఆంధ్రభాషాభిమానము కొందరుయువకులు కలిసి సేవాసమితిస్థాపించిన కొంతగానున్న కొంతయైనను ఆంధ్రభాష[illegible] సుగవచ్చును. సమితిద్వారా కొన్నిపుస్తకములు వ్రాయబడి, ప్రకటింపబడిన, ప్రబోధముకలుగునను గలుగవచ్చును. కావున పైనచేర్కొనబడిన గ్రామములపండితమండలి త్వరముగా మేల్కొనవలెనందులకు ప్రార్థన.

ఒక తెలంగాణా.

రహదారిమహసూలు—బీదరైతుల అవస్థలు

హన్మకొండలో ఎప్పుడు లేనియొక క్రొత్త రహదారిమహసూలు వసూలు చేయుచున్నారు. ఇదివరకు బస్తిబండియైయుండిన ప్రతిబండికి రెండణాలువసూలు చేయుచుండెడివారు కాని ప్రస్తుతము సవారీబండియైనను, కొలిబండియైనను, బండిలో ఏమిలేకపోయినను, రెండెడ్లు, ఒకబండివాడున్నను ప్రతిబండికి మూడణాలు, వసూలు చేయుచున్నారు. బీదరైతులు, చాటసామానులు, బండ్లవాండ్లకిది భరింపరానివ్యయముగా పరిణమించినది. ఇంకొ రహదారిమహసూలు బస్తిబండికి ౦-౩-౦ అణాలైనది. ఈ మహసూలు నూతనముగా వసూలు చేయుచుండుటవలన చాటసాదులకీవిషయము తెలియదు. హన్మకొండపురాగానే మహసూలు అడుగుదురు. వారిచెంత పైసలులేక (ఫజీత) అవమానింపబడుదురు. నివసించిన ఏ చెంతనున్నది సమానా లేక గొంగడియో లేకయింకేమైనవస్తువో అమ్ముయివ్వవలసి వచ్చుచున్నది. అంతియేగాక కొందరు స్త్రీలపైనున్న నగలను మెట్టెలు, పిల్లలపైనున్న కడియములను యుంచుకొని, లేకపోయినపెట్టినగానీ నివ్వవలయునని నిర్బంధించెదరు [illegible], పైసలు లేవని [illegible] నొట్టుటయు గలదు. పైసలులాగుకొని పంపించుచున్నారు. ఎవ్వడైన తెలివిగలవాడు చాటనడిచిన మహసూలు అడుగుటయు, యివ్వకుండుటయు, కలహముజరుగుటయు, రెండుదెబ్బలు పరిపాలించుట, రెండు దెబ్బలు పుచ్చుకొనుటయు జరుగుచున్నది. ఈదెబ్బలు తిన్నతరువాత ఆసుపత్రినిగూడ కండ్లించుచున్నారట. ఎందుకీగోలలు! దయామయులైన ప్రభుత్వము వారు బీదరైతులయెడ కనికరించి, వీరినీ ఘోరావస్థనుండి తప్పించ ప్రార్థన.

ఒక యాత్రికుడు

ప్రకటన

(కాటేజి యిండస్ట్రీసు ఇన్స్టిట్యూటు)

దక్షిణ హైదరాబాదు పట్టణమున ముషీరాబాదులో నెలకొల్పబడిన కుటీర పరిశ్రమాలయములో (Govt. Cottage Industries Institute) యీదిగువ నుదహరించిన విషయములలో శిక్షను పొందగోరుఅభ్యర్థులు ది15-8-46ఫ లోపున దరఖాస్తులను పంపుకొనవలెను. అభ్యర్థులు విద్యనుబట్టియు శ్రేష్ఠత్వమునుబట్టియు ఏరుకొనబడుదురు గాన, వానిని తమ దరఖాస్తులలో, చేర్కొనవలయును. వృత్తిజీవుల పుత్రులకు ప్రాధాన్యమివ్వబడును. ఎన్నుకొనబడిన అభ్యర్థులు నేత, అద్దకము పరిశ్రమయందు తప్ప తదితర పరిశ్రమలయందు స్వల్పముగా ఉపవేతనమును బడయగలరు. నేత, అద్దకము తరగతులయందు జిల్లాలనుండి వచ్చు యధార్థమైన నేతపనివాండ్రయొక్కయు, రంగుపనివాండ్రయొక్కయు పుత్రులు ఏరుకొనబడినవారలకు అనగా పైని చేర్కొనబడిన నేత, అద్దకము పరిశ్రమలయందు ఒక్కొకవానియందు, ఆ ప్రతిగురికిమాత్రమే నెలకు రూ 15-— పదునైదు హాలీ రూపాయిలుమాత్రమే ఉపవేతనము యివ్వబడును,

శిక్షావిషయములు

1 నేత
2 రంగుల అద్దకము
3 అల్లకము లేక కుట్టు
4 జంపఖానా నేత
5 ఉన్ని వడకుట-కంబళ్ళనేత
6 జరీ నగిషీపని
7 చేతుపని-తట్టలుతయారుచేయుట
8 లక్కపనిచేయుట: ఆటవస్తువులు తయారుచేయుట.

Nb. దరఖాస్తులు ముషీరాబాదు కాటేజి యిండస్ట్రీసు ఇన్స్టిట్యూటు సూపరింటెండెంటువారి పేర పంపవలెను.

సూపరింటెండెంటు

తెలంగానా వార్తలు

గొప్ప మోటారు ప్రమాదములు

౧

వరంగల్లు ౨౩-౪-౪౬

ఈదివసము ప్రొద్దున యెనిమిది నలుబదియైదు ఘంటలకు వర్ధన్నపేట నుండి మహబూబాబాదుపోవు నర్కారీబస్సు మాముమారియొద్దుగడ్డను దిగుచు పూలుతో టక్కరయని తలక్రిందులైనది. పూలు ముక్కలుముక్కలై పోయినది. మోటారుయొక్క ఒకపార్శ్వము విరిగి మోటారు చాలావరకు అక్కరకురాకుండ అయినది. కండక్టరుకు ఆరచేయిచాలాభాగము వరకు తెగినది. జరువులెత్తువాని కాలుగూడా చాలావరకు తెగినది. బాటసార్లకిద్దరికి నలుగురికి దెబ్బలుతగిలినవి. డ్రైవరుకుకూడ దెబ్బతగిలినది. ప్రాణహానియేమియును లేదు.

* * *

౨

ఘటికేసరం ౧౫-౩౭

ది ౩౦-౪-౩౭ దినము భువనగిరినుండి హైద్రాబాదువైపు టెక్సీమోటారుకారు పోవుచుండగ ఘటికేసరంవద్ద ఎదురుగ ఎడ్లబండి రాగ ప్రక్కకు తొలగించగ దారితప్పి కారు గ్రైనులో పడెను. పడుటతోడనే కారు తలక్రిందులాయెను. ప్రథమమున అద్దములుపగిలి డ్రైవరుశరీరముపైబడి చీల్చుకపోయి అతడు అక్కడనే ప్రాణమువిడచెను. అయిదుగురికిబలమయిన గాయములు తగులగ రక్షకశాఖవారు హైద్రాబాదు ఆసుపత్రికి పంపినటుల తెలియుచున్నది.

* * *

౩

మే ౬ వ తేది సాయంకాలము హైదరాబాదునుండి మహబూబాదుకు బండలలో ఒకమోటారుట్రక్కు బయలుదేరి మెదకుజిల్లాలో ఒక గ్రామమునకుపోయి ఆబండలనువదలి, తిరిగి హైదరాబాదుకు వచ్చుచుండగా మార్గమధ్యమున నగరమునకు సుమారు ౧౦మయిళ్ళదూరమునకున్న డిండిగల్లు గ్రామమువద్ద మూలతిరుగుతు ప్రోవలో డ్రైవరుచేయి పట్టుతప్పుటచే బోల్తాపడెను. అబోల్తావేగములో డ్రైవరుతోకలసి బండిలోనున్న మొత్తము నలుగురిలో ఎవరుకూడ తప్పించుకొని దూకలేకపోయిరి. ఒకడు వెంటనే మరణించెను. ఒకనికికాలువ్రేలు పగిలెను. తక్కిన ఇరువురికి శరీరమంతటను గాయములు తగిలెను. వీరలిట్లవస్థపడుచుండ ఆత్రోవనే పోవుచున్న ఒక లారీలోని ప్రయాణికులుచూచి సహాయపడబోయిరిగాని చేతగాకపోగా అందరును అలాద్దిగైవరుసమీపములోనున్న ఒకపల్లెనుండి పోలీసు అధికారిని పిలుచుకొనిరాజంపిరి. పోలీసుఅధికారి వచ్చువరకు పుట్టెపగిలినవాని ప్రాణముపోయెను. మిగిలినవారు లారీలో నగరములోని ఆస్పత్రికి కొంపోయిరి.

వెఱ్ఱికుక్కలబాధ

గద్వాల ఇలాకా అనంతపురము అనుగ్రామములో గతసం॥రం ౭ గురు మనుష్యులకు వెఱ్ఱికుక్క కరచి మరణించిరి. ఈసం॥రము చైత్రబ॥౭ రోజు మరల ౭గురికి కరచినందున వారుభీతికలిగి చింతించుచున్నారు. ౨ సంవత్సరములనుంచి యీగ్రామానికీబాధ కలిగినది. ఈవిషయమయి రక్షకశాఖవారు తగిన ఏర్పాటులు చేయుచున్నారు.

భువనగిరియందు వైశ్యగురువుగారు

[విలేఖరి]

శ్రీ ఈశ్వరనామసం॥ర చైత్రబ॥ ౬ శనివారము సాయంత్రము సింహపురీపీఠస్థులు శ్రీశ్రీశ్రీ గురునారాయణస్వామి ఏకాంగిగారు దయచేసినందున మాబీధిలోగల శ్రీకన్యకాపరమేశ్వరీ సమాజమువారున్ను, భాష్యపాఠశాల ఉపాధ్యాయులు తమవిద్యార్థులతోనున్న, వైశ్యులందరముకలసి స్వాములవారికెదురొక్కని మేళతాళములతో ఇంటికి తీసుకొనిపోయి రాత్రి౧౦॥ గంటల వరకు ఉండిరి. మరుదినము దయచేసి శ్రీస్వాములవారు మానవజన్మధర్మములను కొన్ని బోధించిరి. తర్వాత వైశ్యబీధిలోనే ఒకఇంట్లో శ్రీ స్వాముల వారికి బసచేయించిరి.

చైత్రశు॥౭లు ఆదివారము ౧౦॥౧౧లకు శ్రీస్వాములవారు సాలగ్రామపూజ జరిపిరి రాత్రి ౧౦॥౯లనుంచి ౧౦॥౧౨లవరకు శ్రీకన్యకాపరమేశ్వరీ భక్తసమాజము భజనపదులు భజనలుజరిపిరి. తర్వాత ౧౦.౧౨లనుంచి ౧౦.౨లవరకు శ్రీశివగురువార భక్తసమాజము గంజునుంచివచ్చి కన్యకాపరమేశ్వరీ భజనసమాజమువారితోకలసి భజనలుజరిపిరి ఆనందపరచిరి. చైత్రబ॥౯ మంగళవారము చందావసూలుచేసి శ్రీస్వాములవారికి పాదపూజజేసి రు ౧౧౬ లు సమర్పించిరి.

వర్గి తాలూకా రైతుల చింతలు

[విలేఖరి]

వర్గి ౨౬-౭-౪౬ ఫ.

ఈలోపల నడిగండ్లవానచే ఈప్రాంతపురైతులకు చాలనష్టముకలిగి చేతికిరానున్న ధాన్యములు నాశమైపోవుటచే రైతులుచింతించుచున్నారు. గ్రామములో బాలుపరిశుభ్రముగానున్నది. ఈగ్రామములో నాలుపాఠశాలలున్నవి అందు బాలికల పాఠశాలలో చాలదినములనుండి ఇక్కేగామసురాలగు ఆవుకుల జయలక్ష్మమ్మ ఉపాధ్యాయురాలుగాఉండెను, ఇపుడు మహబూబునగర్ జిల్లా విద్యాశాఖ మొహతెమీముగారు జయలక్ష్మమ్మను అలాయిదచేసి ఈపాఠశాలకు వేరే ఉపాధ్యాయురాలిని పంపినారు.

రేకులము పల్లెలో కలరా

[విలేఖరి]

పేరూరు

మహబూబునగరము తాలూకాలోచేరిన రేకులము గ్రామములో సుమారు ౧౫ రోజుల నుండి కలరా ప్రవేశము—కానియీ గ్రామమునస్థులు కలరాకాదని యేదోదేవత ప్రవేశించినదనితలంచి చాలాఖర్చుపెట్టుచున్నారు. వీరుపూరేగింపనిదేవతయే లేదు. ఇంతవరకు ౧౦—౧౨ కేసులు అయినవి ఇప్పటికిని క్రొత్త క్రొత్తదేవతలను పూరేగింపుచునేయున్నారు. ఇంతవరకుసుమారు ఏబదిరూపాయిలు పూరుమొత్తముపై ఖర్చుపెట్టినారు.

పేరూరు

ఈగ్రామములో ౫-౬ రోజులక్రిందట ఒకనికి కలరాతగిలియుండెను. యీగ్రామపుపటేలు తక్షణము తాలూకాకువెళ్లి డాక్టరును పిలుచుకవచ్చి బాగుచేయించెను— ఇంతవరకు వేరే యేమియుకేసులు లేవు—

మహబూబునగరుజిల్లాలో

ప్రచ్ఛన్నముగా ఇస్లాం మతప్రచారము

అబ్దుల్ కరీంఅనువాని మతదీక్షను

బ్రాహ్మణులే ముఖ్యశిష్యులు

సనాతనుల వింతచర్యలు

(స్వ. వి.)

మహబూబునగరం:— ఈజిల్లాలోని అనేకతాలూకాలలోను వనపర్తిగోపాలపేట సంస్థానములలోను ౭-౮ ఏండ్లనుండి అబ్దుల్ కరీం అనువాడు గొప్పమతగురువై వేనవేలశిష్యులను చేసికొనియున్నాడు. వీనిని అస్సలునివాసము శివరాజుపూర్దను సంస్థానములోని తాటికొండ జాగీరుగ్రామము. వీని హైదరాబాదు నగరములోకూడనుండును విశేషముగా ఈజిల్లాలో శిష్యసంచారము చేయుచుండును. హజరత్ సుల్తాన్ అలీసాహెబ్ అనే ఫకీరు అస్సలుగోరీ హైదరాబాదులో నున్నది. నాడుచనిపోయ్యేకాలములో ఈఅబ్దుల్ కరీమును ఖలీఫాచేసిపోయినారని ఏనుచెప్పుకొందురు. [కాని హైదరాబాదులో ఇంకొకడు నీరికిపోటీగానిలిచి తననేఖలీఫాచేసినారని చెప్పుకొనుచున్నాడు] ఈఅబ్దుల్ కరీముగారుమాత్రము ఈజిల్లాలో నుంచిపలుకుబడి సంపాదించినారు. సుమారు ౫ ఏండ్లక్రిందట నాగర్కర్నూలు తా॥లో కత్రగ్రామమునవున్న తెలబ్బూరుగ్రామానికిన్ని మధ్యన సుల్తానుఅలీ సాహెబ్ నమూనాగోరీ కట్టించినారు దానికిప్పుడు మంచికొంపొండుతోట ఏర్పాటుచేసినారు. అక్కడప్రతిఏటా ఉరుసుజరుగును వందలకొలది గొర్రెలు బలియియ్యబడును.

ఈఅబ్దుల్ కరీంగారికి శిష్యవర్గమంతయు హిందువులే. అహిందువులలోను విశేషముగా బ్రాహ్మణులు, కోమట్లు, రెడ్లుమొదలైన పైజాతులవారే. ఈశిష్యవర్గానికివారు “కలిమా” మంత్రాలుబోధించినారు మంత్రజపాలువనుటలు ఈశిష్యవర్గము రహస్యముగా చేసికొనుచున్నారు. ఖలీఫా అబ్దుల్ కరీంగారు పర్యటనార్థమువచ్చినప్పుడు శిష్యులు తండోపతండముగావచ్చి వారికిసత్కరించి వారిపాదములని కళ్లకద్దుకొని వారిసేవచేయుచు వారినియామకభోజనాదులతో సంతుష్టులనుగాజేసి దక్షిణలుసమర్పించుకొందురు ఈజిల్లాలో సనాతనులమెండుగానున్నారు. వారివిషయములో ఏ

భువనగిరిలో సంఘసంస్కారము

(స్వ. వి.)

శ్రీరామ నవమి

ఈశ్వరనామసం॥ ... భువనగిరిలోని శ్రీకన్యకాపరమేశ్వరీ ... భజనమండలివారు ... గ్రామములోని శివాలయమునందు ... శ్రీరామాలయమునందును శ్రీరామజనన మహోత్సవములును, సీతాకళ్యాణమహోత్సవములును ... జరుపబడెను. శ్రీ రామాయణపారాయణము ... ప్రవచనములును జరిగెను.

హనుమజ్జయంతి

ఇదే ... భజనమండలివారి యాజమాన్యమున హనుమజ్జయంత్యుత్సవము జరుపబడెను. ఉదయము ౧౦. ౮ ... భక్తులు మేళతాళములతో భజనతో గ్రామప్రదక్షిణముగా ... హనుమంతుని ... మనుష్యులు ... శ్లోకములను ... ఆంజనేయుని చరిత్రమును వారిధైర్యసాహసపరాక్రమముల ప్రశస్తిని ... సముద్రమునులంఘించి ... సీతాదేవిజాడలనరసివచ్చిన ఈమహావీరుని భక్తి ... మహోత్సవమునుగురించియు శ్రీయుత ఉ. వెంకటరావు, ... రావుసంగములుగార్లు ప్రసంగములుగావించిరి.

గంజులో సీతాకళ్యాణము

ఇదేపొద్దునలో గంజులో బ్రహ్మశ్రీ ... రామయ్యగారి యింటిలో సీతాకళ్యాణమహోత్సవము ... వైశ్యసోదరుల సహాయమున మహోత్సవముతో జరిగెను.

సంఘసంస్కారము

చైత్ర ౫॥౬ శనివారము ... చంద్రయ్యకొమారుడు వెంకయ్యగారి వివాహము ... పురోహితులకు బ్రహ్మశ్రీ రాజగోపాలరావు ... జరిగెను. రజకుల యిప్పుడు ... బ్రహ్మశ్రీ వారెంతయు ప్రశంసనీయులు.

... యొక్క ... ఏకపంక్తిభోజనము చేసినారనిన్ని ఎవ్వరో ... వివాహములో ... అంటులుపెట్టుటకు ... చేయుచుందురు.

రజతోత్సవ స్మారకచిహ్నమగు పురోద్యాన వనము

[విలేఖరి]

లక్షెటిపేట; ౨౯-౪-౧౯౩౭

పరిచయము

లక్షెటిపెట గ్రామము గోదావరి నదికి ఉత్తరముగానున్నది. ఇది చిరాలు రైల్వే స్టేషనునకు ౧౬ మైళ్ళదూరములో ఉన్నది. ఆదిలాబాదు జిల్లాలో చేరిన ఒక తాలూకా. ఇక్కడ మున్సిఫి, తహసీల్, అబ్కారీ చేటి, పి. డబ్ల్యు. డి. వారి సబ్‌డివిజను, ఆఫీసులు ఉన్నవి. ఇచ్చటనున్న ఆఫీసర్లందరు చాలా మంచివారగుటచేత ప్రజలు ఏకష్టములులేక (దైవికములైన ఆకాలవర్షములచే కలిగిన కష్టనష్టములు, గేదా లేనను, ఆరోగ్యతప్ప) హాయిగా నేయున్నారు. ఇంకను జంగ్లాత్ అమీనా కచేరి, ఒక పర్గనా దవాఖాన, ఒక మిషన్ సెటిల్మెంటు, ఒక పాఠశాల కవాఖానకూడ కలదు.

కాలమాన పరిస్థితులు

ఇచ్చట ఎండకాలము ఎక్కువగా ౧౧౦-౧౨౦ డిగ్రీల వఱకు హెచ్చి చలికాలమందు సుమారు ౫౦ డిగ్రీలవరకు దిగును. ఇతరకాలము లందు శీతోష్ణాలానుగుణ్యముగా నుండును ఇటీవల ఆకాలవర్షములు విరివిగా కురిసినందున ఋతువనము లేను దీనిని ప్రాయుసమయమున అనగా ఉదయము ౫గంటల వేళ ౯౦ డిగ్రీల పరిమితి గలిగియున్నది.

దేవాలయములు, భజనలు

ఇక్కడ మూడు హిందూ దేవాలయము లున్నను ఈకాలమున ఇట్టి ఇతర దేవాలయముల వలెనే శిథిలావస్థయందున్నవి ఇదికూడ అట్లే యున్నవి. వాటిలో నొకదానిమరమ్మతుకొఱకు ఒకరిద్దరు పెద్దమనుష్యులు కొంతధనమును ప్రోగుచేసిరనివినికిడి. కాని అట్టిమరమ్మత్తేదియును జరిగినట్లు కనుబడదు.

ఈగ్రామములో నొకపెద్దమసీదుకూడ గలదు. ఇచ్చటిహిందువులు మహమ్మదీయులు ఎట్టి వైషమ్యములును లేక సోదరభావముతో నుండుటచూడ పరమానందదాయకము.

ఇంకను ఈగ్రామములో రాధాస్వామి పంథమునకు సంబంధించిన సత్సంగమందిరమొకటి గలదు. ఇద్దరిలో వారు ప్రతిగురువారమును సత్సంగము జనులు జరుపుచుండిరి. కాని ఇటీవల ఆరుమాసములనుండి ఇప్పుడు ప్రతిదినము చేయుచున్నారు.

ఇచ్చట కొందరు యువకులు హిందీనేర్చుకొనుటయేగాక కొన్ని సాంఘిక దురాచారములను పాఱద్రోలి సంఘ సేవ చేయుటయందును ఉత్సాహము చూపుచున్నారు.

అధికారుల సంచారము

ప్రస్తుతము ఇచ్చట దుర్భంతాలూకాదారు గారు సంచారము చేయుచున్నారు. వైద్యాధికారి జిల్లా గారుకూడ వచ్చియుండిరి.

రాకపోకల సౌకర్యములు

ఇక్కడినుండి ఆసిఫాబాదునకు, చెన్నూరు, మంచిర్యాలలకును, నిర్మలకును, నిర్మలనుండి నిజామాబాదు, ఆదిలాబాదులకును, డిచిపల్లి కి పోవుటకు రైల్వేబస్సు సౌకర్యములు గలవు. ఈబస్సులలో ప్రయాణీకులకు ముఖ్యమైన కష్టములలో మనుష్యులు కొట్టుకొనుట యొకటి— ఒక మారుపడిమైళ్లు ప్రయాణము చేసినవారు దుమ్ములో స్నానము చేసినట్లుండును.

పారిశుద్ధ్యము

ఈగ్రామము ఎప్పుడును పరిశుభ్రముగానుండును. ఇచ్చటనదీతీరమున కొఱకొక వంతెన కట్టుచున్నారని వినికిడి— ఇచ్చటి సర్కారుకచ్చేరీలన్నియు చాలా ఆందముగానే కట్టబడియున్నను, తహసీల్ కచేరిమాత్రము ఇంకనుమిక్కిలి శిథిలావస్థలోనున్న ఒక పురాతనగృహములోనున్నది— ఇటీవల నిజాం ప్రభువు గారి రజతోత్సవము మహావైభవముతో జరుపబడినది.

బలదేవుగారికిన్ని పీసరవీన్న ఉరఫ్ సర్దారలీఖాన్‌గారికిన్ని నిషేధాజ్ఞ

౨ నెలలవరకు వరంగల్ జిల్లాలో కాలుపెట్టకూడదు

[స్వకీయవిలేఖరి]

ఇనుకుర్తి యే మనగా పల్లగుట్ట గ్రామములో ఒక హరిజనుడు తురకఅయిగుండు బోడియగుటయు తర్వాతమరల హిందువై జుట్టుపెంచుటయు తర్వాతమరల ఆగ్రామములోని మౌల్వీగారియావేశముతో జుట్టుతోగూడ బొట్టుకిందిచర్మమునుగూడ సఫైచేయుటయు మీపత్రికాపాఠకులెరిగినవిషయమే. తర్వాత రామకథయే మనగా:—

అది మొహర్రంపండుగ జమానా— గ్రహచారవశాత్తు శ్రీరాముడు ఈకోజులలో బుట్టినాడంట! శ్రీరాములకు ఊరేగింపులేదు— పీర్లకు పరిసెలవక్కరలేదు— ఆగ్రామములో ఎవరో ముల్లాగడ్డముపై కోపగించుకొని హాస్తపాదవు తగ్గిసామునే అనుర్దాతో అగ్గిపుల్లలంటించివాడంట కొంత్రివాయిషికెక్కింది— తాలూకాదారుగారు హాజర్, పోలీసు మొహతెమింగారు అంపుంది పోలీసుసిబ్బంది హాజర్— విచారణలుజరుగుతూ ఉండగా పీసరి సర్దారలీఖాన్ గారుకూడ హాజరైనారు— వీరిచరిత్రయిటీవల చాలామందికి తెలియదు— వీరుమొదలు మాలకులంవారు— కొన్నాళ్లు హరిజనులకొరకు సైరలిబు చేసినారు తర్వాత అల్లమప్రభువును స్థాపించి పూజలు చేయించుట మొదలుపెట్టినారు— పత్రికలలో జోరుగా వ్రాయుమువచ్చినారు— తర్వాత నవాబు బహద్దరుయారుజంగు బహాదరువారి తబ్లీగ్ ఇస్లాంప్రచారంలో గాఢంగాదిగబడ్డారు— స్వయముగా ముసల్మానులయినారు— పేరుమార్చుకున్నారు— తెలుసా?? సూబాయలజీతము పొందుతున్నారనియు మరియు కమిషనుకూడ పొందుతున్నారనియు వినికిడి— వీరుచాలామంది స్వకులస్థులను తురకలనుగా చేసినారు—

ఇట్లాంటి అర్యప్రచారకులైన బలదేవుగారు కూడ హాజరైనారు— తాలూకాదారు విచారణచేయుచు అంతయు ఆర్యసమాజకుని గడబిడనే అని సెలవిచ్చినారట— ఆర్యాగారు "అదినాదకాదు— నేను శాంతమూర్తిను— ఈటీసరి సర్దారలీఖానుగారే ఆమాయకులైన మాస్థులను అలాహాజరలుగారు తమ సిల్వరుజూబిలీలో అంటరానితురకలు చేయుటకు ఫర్మానిచ్చివారనిన్ని లనియుపెట్టి తురకలచేసినారు— అని చెప్పెరట— "తాలూకాదారుగారు ఉభయులను ౨ నెలలవరకు వరంగలుజిల్లాలో కాలుపెట్టకూడదని నిషేధాజ్ఞయిచ్చినారు— కాని బహద్దరుయార్జంగు గారి యిట్టిప్రచారకులుమాత్రము బాగుగా యింకాయిట్టి అబద్ధాలు చెప్పి యీయమాయ ప్రచారము చేయుచున్నారు—

వర్తక సంఘోద్ధారణ

(విలేఖరి)

మందమర్రి: ౨౦-౪-౧౯౩౭—

వర్షములు

వర్షములుకురియుచున్నవి—పశువులకు మేతచే తయింతవరకుదొరకుచున్నది—వేసవగనైరు చేయుటకు ర్యాంతంగివ్వ వ్యవసాయకులు భూమినిబాగు చేయుచున్నారు— కాలము సుభిక్షముగానున్నది—

వర్తక సంఘము

ఈగ్రామములో వర్తకసంఘము స్థాపించి రెండుసంవత్సరములయినది మొన్ననే సంఘము వారు కట్టించినగృహములో గృహప్రవేశ మహోత్సవము జరిపిరి—యీసందర్భమున వకీళ్లు, గ్రామపెద్దలుదయచేసిరి—సంఘముచారు చేయబడిన ఉపహారవిందులో పాల్గొనిరి—

వకీళ్ళు

నేను ౨౦-౪-౧౯౩౭ తారీఖున మావూరి మున్సిఫీలో గమ్మత్తుజరిగినది— నేను వెళ్లేటప్పటికి వకీళ్ళందరు మున్సిఫి ముందు వరండాలో కూర్చునియున్నారు—ఇది యేమియని ప్రశ్నించితిని, అసమయమున "ఉదయము ౧౧గం లప్పుడు కోర్టుసమయముకాని యీరోజు వకీలుగారు చేంబరులో కూర్చొని యిజ్లాసులో కూర్చున్నవకీళ్లను బయటికివెళ్లమని, యజమాని యిజ్లాసుకు రాజీనామాయిచ్చినాడుఅని జవాబు చెప్పెను— వెంటనే నేనుమందరము బయటికివచ్చితిమి— రాగానే యిజ్లాసుదర్వాజా బందుచేసినారు యొక్కడూగాలేక ఇబ్బందియని చెప్పినారు"

దేవాలయమునకు కమిటీ యేర్పాటు

. ఈగ్రామదేవాలయ పరిపాలనావిధానము చక్కగాలేదనుకారణముచే రామానుజులు క్రింద కమిటీయేర్పాటుచేసి మంజూరి కొరకు తాలూకాలో దరఖాస్తుపెట్టియుండిరి—కమిటీ అవసరముని జిల్లాకు సిఫారసుచేసినారు—గుడి పూజారి కమిటీయిష్టములేక జిల్లాలోదరఖాస్తుపెట్టియుండెను— జిల్లా వారు కొన్ని ప్రశ్నలు తాలూకాదారుకి అడిగినారు గ్రామపెద్దలందరిని పిలిపించి వారివారి అభిప్రాయములు తీసుకొనిరి—కొద్ది భేదాభిప్రాయములతో కమిటీఅవసరమనే మెజారిటీ యగుటచే మరల సిఫారసు చేయుచుండెను. యింకనుమంజూరు అయియుండలేదు— మంజూరు అయిన రాగానే అపాలనావిధానములో సౌకర్యము కలగజేసుకొనుటకు సభ్యులు ఉంకించియున్నారు—

ఏడవ ఆసఫ్ జాహి కాలములోని విద్యావ్యాప్తి

కాంగ్రెసు



గోలకొండ పత్రిక
ఈశ్వర నామ సంవత్సర వైశాఖ బ౧౦
సోమవారము

స్వవిషయము

—

ఎట్టకేలకు ఆంధ్రమహాజనుల అదర విశేషములచే, ఈ పత్రికా సాధకమగు రెండవ సంవత్సరమును దాటింపగలిగితిమి. ఈ సంవత్సరమున ఆంధ్రదేశమున్న గుడ తెలుగు పత్రికలనేకములు అంతర్ధానమును పొందినవి. అసలు సాధారణముగా ఇంతకాలము దినపత్రికల అనుభవము లు చూడగా తెలుగుభాషలో పత్రిక లను నాటించుటయు అవి నెగ్గిదీకొను చుండుటయు నిరుపమానము చాలకష్టమని విదితమగుచున్నది. ఇట్టి స్థితిలో మనకు రెండు సంవత్సరముల కష్టములలో పైన మా నిరంతరాయముగా పత్రికా ప్రకాశన ము జరుపగలిగినందుకు మేము ఇంతకా లము మాకొసగ అభిమానమునందించినవి పర లందరికిని కృతజ్ఞతలర్పించుచు, ముందుకు కూడ ఇట్టి అభిమానము ప్రజాభిమానమునకు పాత్రులము కాగల్గుటకు ప్రయత్నించు చుటయే మా యాశయమని తెలుపు చున్నాము.

ఇన్ని సంవత్సరములుగా ఆంధ్రోద్య మమునకు తోడుగా మేము గావించిన కృషి ఫలము నిచ్చుటకు ప్రారంభమై నదనుటకు నిదర్శనములు కానవచ్చు చున్నవి. మేము ఇంతవరకును ప్రజాభిప్రా యమును వెల్లడిచేయుచు, నోడనిర్ధా [illegible] [illegible]

[illegible]

ముగా ఏ నిజమైనప్పుడు మాకీల నడుగుచుండి రైతులు సంతోషించలేరు. రైతుల భూ ములలో జట్టుకులను కొట్టుకొనుటకు అనుమతి మాకీలయిచ్చు విషయమున గల ఆటంకములలో అవసరమగు వివర [illegible] లను సేకరించలేదు ఇట్టివి [illegible] చెప్పవలసిన చెప్పు యోగముల్లు, వాటి [illegible] లేని కొన్నిటికిని అవకాశముకే [illegible] వ్యవహరించిన దేమన, రైతుల [illegible] [illegible] సమస్యలను చెప్పుకొనగల్గుటకే [illegible] అవకాశమైనది. మారకవనివిషయము, గతిసంవత్సరము హరిజనులను ఇతరమతములలో కలుపు కొనుటకు ప్రయత్నిగా జరిగిన మును [illegible] ఇంకను సాగుచున్నది. ఈవిద్యమ ము నిస్సలకావే గ్రామసార్వభౌమము హరిజనోద్ధరణావశ్యమున నిదర్శనముని యున్నది.

ఇట్లు గ్రామాభివృద్ధి యు మనునది ఒకటి పద్ధతులకు మేము చేయుచున్న కృషికి ఫలితము కనిపించుచుండుట వచ్చి నందుకు సంతోషమగుచున్నది. ఈవిధి కృషి [illegible] [illegible] యాయిలుగా నుండునట్లు ఆశించుచున్నాము.

ఇంతకాలమును మాకు దయతో సహకరించిన వివిధ భావులకును, వ్యాసకర్తలకును మా కృత జ్ఞతలను తెల్పుకొనుచు ముందును, వా రలనుండి ఇంకను ఎక్కువ సహాయము రాగలదని నమ్ముచున్నాము.

—

అగ్ని ప్రమాదము

[illegible]

[illegible]

వైశ్య స్త్రీ పునర్వివాహములు

[illegible]

శ్రీరామనవమి మహోత్సవములు

[illegible]

చక్రవర్తిగారి పట్టాభిషేక కార్యక్రమము

[illegible]

బీహారు ప్రధానమంత్రి గునవము, పారబట్టుట

[illegible]

ఆల్వారుసంస్థానపు గలభావిచారణ

[illegible]

ఇప్పటిరాజ్యాంగ ప్రతిష్టంభపరమార్థము

[illegible]

కాశ్యక్రమము

[illegible]

జనపయంత్రకార్మికుల సమ్మెకట్టుముగియుట

[illegible]

సమ్మెకారుల కోరికలు

[illegible]

హిందీ—ఉరుదూ ఒక్కటే!

[illegible]

'గుప్త మంత్రము'

[illegible]

[illegible]

గిరిరాష్ట్రముల యుద్ధ [illegible]

[illegible]

బ్రిటనులో కోటీశ్వరుల సంఖ్యలో వృద్ధి

[illegible]

[illegible]

చక్రవర్తి పట్టాభిషేకోత్సవమున పాల్గొన నిరాకరించుట

[illegible]

[illegible]

పండ్నరు ప్రభువు సింప్సను సతిని కలియుట

—

లండను, మేనె

సింప్సను ప్రభువు గారు రాత్రియందు ప్రయాణము చేసి ... వచ్చియున్న ... పోలీసు ... కలుసుకొనిరి ... బ్రతుకుగా ... చేసినారు.

విండ్సరు ప్రభువుగారు ... బండిలో ప్రయాణము చేసిరి — వారి కై ప్రత్యేకింపబడిన స్థానమున ఒక ఆస్ట్రియా యాత్రికుడు కూర్చుండెను. పోలీసు ఉద్యోగి విశదము లేక తెలుపగనే అతడు ఆయాసపడుచు ... అస్థానమును వదలిపోయెను.

టూర్సు మేనె'—

విండ్సరు ప్రభువు పెర్నూలు స్టేషనువద్ద దిగిరి. సింప్సను సతి కారులో స్టేషనువద్ద నిలచియుండెను — ఇరువురూ కారు ఎక్కి అందరు కొండి కోటకు ప్రయాణమైరి — మధ్యాహ్నము ౧—౨౫ గంటలకు కొండె కోట చేరిరి — ఈకోటయందు వీరితోడం పతులఆతిథిగ సింప్సనుసతి యున్నది — కోటవెలుపల ... పత్రికా ప్రతినిధులు పోటో గ్రాఫు తీయుటకై నిలచియుండిరి —

విండ్సరు ప్రభువు సింప్సనుసతిగార్ల వివాహము తేది ఏర్పాటు ... ఆనంతరము ... జరుగవని రూఢి వర్తమానము తెలియుచున్నది —

—

కలకత్తా జనపనార పనివాండ్ర సమ్మె తగ్గుట

—

కలకత్తా మేనె. —

జనపనార యంత్రశాలల పనివాండ్ర సమ్మె తగ్గుచున్నది — జగద్దల ప్రాంతమున నేటిఉదయము ... ౧౫ మిల్లులు పనిచేయుచున్నవి — బారక్పూరు ... సమ్మెయున్న ... మిల్లులలో నేటికి ప్రస్తుతము పనిచేయుచున్నవని అంచనా వేసిరి —

—

పత్రికా స్వీకారము

దక్కను వైశ్యపత్రిక, నెల్లూరు

—

ఇది వారపత్రిక. పేరునుబట్టియే వైశ్యులకొరకేర్పడినదని విశదము. ప్రతివారము ౧౦ పేజీలతో వచ్చును. ... సంవత్సరమునకు చందా ౩ రూపాయీలుమాత్రమే. నెల్లూరున ప్రకటితమగుటచేత ... అనుకొందుము. ఈపత్రికవలన రెండుముఖ్యవిషయములు గమనింపవలసి వచ్చుచున్నవి

౧. ఈపత్రిక నిజాము రాష్ట్రవాసులకై ప్రత్యేకముగా ... కొని యింతవరకు ... పత్రికాధిపతులు ... హైద్రాబాదునందిగాని, సికింద్రాబాదునందిగాని ... దొరకనందున వారు ఏ నెల్లూరునో ఆశ్రయించి అచ్చువేయించి హైద్రాబాదు రాష్ట్రములో ప్రకటింపవలసి వచ్చినదని పత్రికలలోని ... విశదమగుచున్నది. హైద్రాబాదు వారికికూడ ... పత్రిక అనినమాట ... "... ఇండియా ముద్రణ ... హైద్రాబాదులో" అనియిచ్చుట ... ఇదియు యీ దక్కను వైశ్యపత్రిక యుద్దేశములలో నొకటై యుండవచ్చును. కృష్ణాపత్రిక యీరాష్ట్రమును గురించి ... ఏమిన్ని వ్రాయకున్నను యీరాష్ట్రములో చాలామంది దానిపై వ్యామోహము కనబరతురు.

ఈపత్రిక నెల్లూరులో ప్రకటించుట "మరాఠా ... పంథా" యున్నట్లు మాదనపంథగానున్నది. ఎందుకనగా ఎవరెవరికి ఈరాష్ట్రములో ఎవ్వాళ్లు ప్రార్థించినను ... నెలవుదొరకక ... నెలవు ... లోను చాల అలస్యముగునో ఆట్టివారు తప్పగా ఏ నెల్లూరునో, కర్నూలునో, బెజవాడనో, బోలాపూరునో ... ఆశ్రయించి ... (ఉదాహరణకు బ్రిటిషిండియాలో నెలవు ... పత్రికను ప్రకటించి ... నిజాము రాష్ట్రములో వ్యాపింపచేయుటకు ... మార్గదర్శిగానున్నది

రెండవయంశము ... సంపాదకులవారు సికింద్రాబాదులో నివాసము చేసియుండుట ఆనగా ఆఫీసు ఇక్కడ పత్రిక అచ్చు ... ఇది రెండవ మార్గదర్శకము

మాదవకోమట ఇంతవరకు ... పత్రిక, ఇప్పుడు వైశ్యులకు అనగా ప్రత్యేకము అనుటకు పత్రికలు స్థాపించుట బ్రిటిషిండియాలోవలె మనరాష్ట్రమునను ... అగుచున్నది. ... వాదిం ... అయినను ... వ్యాసములు ... సంఘములో ఎన్ని ... పల్లెలలో కోమట్లున్నచో ... పూర్తి కొమట్లుకూడ ఎన్ని ... పూర్తి ... పొందజాలకున్నారు. "కోమటిబుద్ధి" అన్న బిరుదు ... వైశ్యసోదరులు ... కోమట్లు వ్యాయామకూటము ... ఉత్తమవిద్య పొంది ... కార్యము లందే వినియోగించినవాడు ... దక్కను వైశ్యపత్రికవంటివారి కృషులన్నియు సఫలము లగుటకు కోరుచున్నారము.

—

౧౦వ పేజి తరువాయి

షరతులువిధించు ఏర్పాట్లు అంగీకరించబడదని ఫ్రాంకో జవాబిచ్చెను. విమానములనుండి బాంబులు వేయుటలో ప్రమాదములు కలుగవచ్చునని. బ్రిటిషుప్రభుత్వము వారు ఈ బెదరునకు లొంగక, తమ మొదటినిర్ణయమునుండి తొలగమని పార్లమెంటునందు వాగ్దానము చేసిరి. విద్రోహులేమి చేయుదురో చూడవలసియున్నది

జనరల్ ఫ్రాంకో గారి ప్రభుత్వవర్గములో భేదాభిప్రాయము లేర్పడినట్లు కనపడుచున్నది. జనరల్ ఫ్రాంకోగారి ప్రభుత్వము ఇతరదేశములయెడ మెలగవలసిన విధము విషయములో ఫ్రాంకోగారి అభిప్రాయముతో నాటిప్రభుత్వమందు విదేశాంగమంత్రియగు సెక్రటరీ జనరల్ ఏకీభవించక, ఫ్రాంకోగారు బ్రిటిషుప్రభుత్వమునకు పంపిన లేఖలలో ఆనేకములను సంతకము చేయుటకు నిరాకరించి రాజీనామానిచ్చి ౪ మే నాటికి పారిపోయెను.

బార్సిలోనాలో అల్లరి

బార్సిలోనాలో టెలిఫోనుబిల్డింగులో నుంచి అరాజకులను తరిమివేయుటకు ప్రభుత్వదళములు యత్నించగా అరాజకులిరుగడల తిరుగబడి పోలీసులను కాల్చిరి. ఇట్లు జరిగిన సంఘర్షణలో సుమారు ౧౦౦ మంది చనిపోయినట్లు తెలిసినది. అస్పత్రులలో గాయపడినవారలు చేరిరి. దాని పైనగరములో అన్ని ముఖ్యస్థలములందును మరఫిరంగులు, మరతుపాకులు ఉంచబడినవి. పట్టణ పరిసరభాగములందు మాత్రము అరాజకులదే అధికారముగనున్నది.

తటస్థ సంఘము

స్పెయినులో జరుగుచున్న యుద్ధములో ఇతరదేశములు ఏపక్షమునకును చేరి పోరాడని సూత్రము పై నిర్మితమైన సంఘము వారు ద్విగుణీకృతప్రయత్నము చేసిరి. ౭ వ తేదినాడు లండనులో సమావేశమైనపుడు ఆంగ్లరాజ్యము ఇంకను చెరుగుచుండా పట్టణములపై బాంబులు పడకుండ చేయుటకు ఉపాయమును సూచించుచు, బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధియుద్ధమునకు కారణమైన ఉభయపక్షములకును ఇకమీదట మనుష్యుల ప్రాణములయెడ చాల జాగ్రత్తతో యుద్ధము చేయవలెనని సూచనలు పంపుకొనవలసినదనిరి. అదిఇంకా తెల్పింపవలెనో యిందాలోచించవలెను.

మే ౫వ తేదినాటికి బార్సిలోనాలో శాంతి యేర్పడినట్లు ప్రభుత్వముచే ప్రకటించబడెను. రాజకీయపక్షములన్నియు శాంతిపడుచున్నవి. కాటలోనియాలో శాంతిస్థాపన చేయుటకు ప్రభుత్వమువారు యత్నించుచున్నారు.

మే ౫వ తేదినాడు జర్మనీ పక్షమున హౌస్ ఆఫ్ కామన్సులో ఈడెన్ గారిని [illegible] స్పెయిను ప్రభుత్వమువారే కాని తామనుగాని విద్రోహులుగాని కారనిరి. ఇటలీకి [illegible] సాధ్యమైనంతవరకు స్పెయినునుండి రెండుపరదేశముల వాలంటీర్లను రప్పించుటవిషయమై మాట్లాడిరి.

మే ౫వ తేదినాడు తటస్థవిధానసంఘమునకు స్పెయిను ప్రభుత్వమువారు చేసిన ఒక సూచనలో జరుగుచున్న యుద్ధములో తెలియని [illegible] ప్రభుత్వములచే అట్టివాలంటీర్లు దేశములనుండి ఉపసంహరించబడునట్లు చేయవలసినదని కోరుచున్నది. కాని బాంబులు వేయుటను [illegible] రక్షించుటకై అన్ని దేశములవారు [illegible] తటస్థవిధానసంఘమువారు [illegible] నాయకులు [illegible] అటువంటి [illegible] నసంరక్షణకై [illegible] తెలుపకొరిరి. [illegible] నబడుచున్నవి.

మే ౫వ తేదినాడు బ్రిటిషు పార్లమెంటులో తటస్థవిధానసంఘమువారి ప్రయోజనము లేదని [illegible] జార్జిగారు [illegible] ఈడెన్ గారు సమాధానమిచ్చుచు, తటస్థవిధానముచే స్పెయినునకు వాలంటీర్లు, ఆయుధసామగ్రి పోవుట ఆగినదనియు, విమానములనుండి బాంబులు వేయుటను [illegible] ప్రభుత్వములన్నియు కలిసి [illegible] చెప్పిరి.

జాగ్రత్తగల ప్రయాణీకుడు బాధ్యతనువహింపడు

ప్రయాణము చేయునప్పుడు రొక్కమును వెంటనుంచుకొనుట బాధాకరము, అపాయకరమునై యున్నది. నిర్విచారముగా ప్రయాణము చేయదలచినయెడల

సెంట్రల్ యొక్క
ట్రావెలర్సు చెక్కులను ఉపయోగింపుడు

అవి:—

1. నష్టము కలుగకుండ కాపాడును.
2. రొక్కముకంటె సులభముగా తీసికొనిపోవచ్చును.
3. 25,50,100 రూపాయిలు మొత్తములలో దొరకును
4. హెడ్డాఫీసులోను ముఖ్యమైన బ్రాంచిలలోను దొరకును. ఏ బ్రాంచిలోనైనను పేఆఫీసులలోనైనను నగదు యివ్వబడును.

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA
HYDERABAD-DECCAN
The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

Vol. 12. | Monday 10—5—1937 | No. 1

స్పెయినులో యుద్ధము

ఏప్రిలు ౨౬వ తేదీనాడు విద్రోహులసేనలు జనరల్ మోలాగారి నాయకత్వమున బిల్బావోనగరమును పట్టుకొనుటకు మంచిపట్టు నొమ్మయగు దురంగోనగరమును వశపరచుకొనినట్లు విక్టోరియాలో విద్రోహులు చెప్పుకొనుచుండిరి. దురంగోను పట్టుకొనుటమాత్రమేగాక ప్రభుత్వమువారు నిర్మించి లేచిపోయిన యుద్ధసామగ్రిని తయారుచేయు పట్టణముగునై దానినుకూడ వీడ్చిరనియు, వారుచెప్పినమాటలే ఇట్లుప్రవేశించి రెండువేలమందిని ఖైదీలనుగ పట్టుకొని, ౨౫ సాదారు పాకులను, ౧౦౦ మరతుపాకులను వశపరచుకొనిరి. ఇదే ౨౬వ తేదీనాడు మాడ్రిడునగరముపై మరల ఫిరంగులువేయబడెను. వీధులలోను, ఇండ్లముంగిళ్లలోను కూడ ఫిరంగులపోట్లు తగిలెను మరియు ఇరుపక్షముల వారికాదళములకు మొదటిసారి గొప్ప పోరాటము ఏప్రిలు ౨౫ మరియు ౨౬వ తేదీలలో జరిగెను.

బాస్కుదేశముయొక్క ప్రాచీన ప్రధాననగరమగు గోర్నికానగరముపై విరామములేకుండ మూడున్నరగంటలకాలము బాంబులు పడుటచే, ఆనగరము శీఘ్రప్రాయమైనది. ౨౮, ౨౯, ౩౦ తారీఖులలో తాము ౫౦౦౦ మంది బాస్కుసైనికులను పట్టుకొనినట్లు విద్రోహులు ౨౮ ఏప్రిలునాడు తెలియజేసిరి. బాస్కుదేశములో యుద్ధపరికరములున్నచోట్లు లేనందున ఆదేశముపై బాంబులువేయుట చాల అక్రమమనియు, అట్లు బాంబులువేయువారలను దౌష్ట్యముచేసిన నివారించుట బాస్కుప్రజలు చేయజాలినపనియనియు, బాస్కుప్రభుత్వముయొక్క అధ్యక్షుడు ప్రజలనందరిని కోరుచున్నాడు. బాస్కుప్రభుత్వమువారు వాలెన్షియాప్రభుత్వమునకు యుద్ధవిమానములుగనుక నుంచినేగలవాటినన్నిటిని ౪౮ గంటలలోగా వశపరచవలసినదనియు లేకున్న అవసరమైనచర్యగైకొనవలెననియు హెచ్చరికపంపినట్లు విద్రోహులనివారు. దురంగోప్రాంతములో విద్రోహులు దాడిచేయగా ప్రభుత్వసేనలు వారలను తరుముకొని మైలుదూరమునుండి సముద్రతీరమునకు పంపివేసెననియు బాస్కుప్రభుత్వమువారు ౨౭వ తేదీనాడు ప్రకటించిరి. బాస్కుప్రభుత్వాధ్యక్షుడు 'బాస్కు రెగులర్ ఆర్మీ' అను సేనను ఏర్పరచి అందున్న సేనాదళములన్నిటి వేరొక క్రొత్త సేనానాయకుని క్రింద కలిపివేయవలెనని ఇంకొక ఆజ్ఞను జారీచేసినాడు.

గోర్నికానగరమును రూపులేకుండచేసినది గాక విద్రోహులు అపని చేసినది స్పెయిను ప్రజలేనని దానిని ఖండించుచు బాస్కుప్రభుత్వాధ్యక్షుడు జర్మనీయుల విమానములవచ్చి ఈ మారణకృత్యమును గావించుటలో విద్రోహులకు తోడ్పడిరని ప్రకటించినాడు. బాస్కు ప్రభుత్వమునకు పారిసునగరమందు ప్రతినిధిగనున్న అధికారికూడ ఇట్లే ఖండించుచు, జర్మనులేగాక ఇటాలియనులుకూడ ఇందుకు తోడ్పడినారనియు, ఈవిధముగ బాస్కుదేశములోని పట్టణములలో సైనికేతరుల నందరినిగూడ ఖైమాచేయుటలో విద్రోహుల ఉద్దేశ్యము బిల్బావోను లొంగదీసి, ఆపట్టణములోని పరిశ్రమలనన్నియు ధ్వంసముచేయునప్పుడు ప్రజలు పరుగెత్తిపోయి గాయపడినవారికి తోడ్పడకుండ చేయుటకై గోర్నికాను, పక్షులవలెను మరతుపాకులు ఉంచబడుచున్నవనియు ప్రకటించినారు. గోర్నికా వినాశవిషయమై బ్రిటిషుపార్లమెంటు కామన్సుసభలో ఏప్రిల్ ౨౮వ తేదీనాడు ప్రభుత్వమును ప్రతికూలపక్షమువారు మరల అట్టిదారుణములు జరుగకుండ బ్రిటిషుప్రభుత్వమువారు ఇతరప్రభుత్వములతో కలిసి తమ ఆగ్రహమును జనరల్ ఫ్రాంకోగారికిని, హెర్ హిట్లరుగారికిని తెలియజేయవలెననియు చెప్పిరి. ప్రభుత్వపక్షమున ఈడెన్‌గారు జవాబిచ్చుచు జరిగినదానికి విషాదము తెలిపి, అట్లు ముందుకు జరుగకుండ జాగ్రత్తగైకొనబడునని చెప్పిరి.

ఏప్రిలు ౨౮వ తేదీఉదయము దురంగో వీథులలో గొప్పపోరాటము జరిగెను, సముద్రతీరప్రాంతములో బాస్కుప్రభుత్వసేనలు మొదట ఉన్న చోటునుండి వెనుకకు జరుపబడెను. బిల్బావోనగరముపై పోరాటము ప్రారంభమైనది మొదలు విద్రోహులు ౬౦౦౦ మందిని ఖైదీలను పట్టుకొని ౩౦౦ మరతుపాకులను, ౧౦౦ సాదారుపాకులను ౯౦౦౦ రైఫిళ్లను వశపరచుకొంటిమనియు ప్రకటించిరి. బాస్కుప్రభుత్వసేనాధికారులు తిరుగుబాటుసైనికులు లేవనిగాని, తుపాకులకు కొరతపడలేదనియు, యుద్ధసామగ్రి ఏమాత్రము తమదగ్గర కొరతగా లేదనియు ప్రకటించిరి.

బాస్కుసేనలు దురంగోను ౨౯వ తేదీసాయంకాలము ౭ గంటలకువదలెను. అప్పటికి దురంగోనానుకొనియున్న కొండలన్నియు వారలవశమునందేయుండెను. ౨౯వ తేదీనాడు విద్రోహులు సముద్రతీరపు గ్రామములను వశపరచుకొనిరి. మరియు దక్షిణప్రాంతమును, కలమాండా మాంటెనో ప్రాంతములనుకూడ పట్టుకొని బిస్కేనాయాపుజ్జోవా ప్రాంతములో ౭౨ మైళ్లు ప్రభుత్వపక్షమునకు అందుబాటులేకుండచేసినట్లు ప్రకటించుకొనినారు.

౨౯వ తేది ఉదయమునాటికి గోర్నికాతమకు వశమైనట్లు విద్రోహులు ప్రకటించిరి. ౩౦ ఏప్రిలునాటికి విద్రోహులు దురంగోనుదాటి ౭ కిలోమీటర్లు ముందుకువచ్చి బిల్బావోకు ౧౫ మైళ్లదూరములోనున్నట్లు ఒగ్గ్రోస్ రేడియోనుండి ప్రకటించబడినది. బాస్కుప్రజలు గోర్నికానుండి బిల్బావోకుపారిపోయిరి. యస్పానా అను విద్రోహులనౌక ప్రభుత్వవిమానమొకటి పాంటాండరువదూరమున సముద్రములో ముంచివేసెను.

స్పెయినులో విద్రోహులచర్యలచే ఇట్లు ఇండ్లు వాకిళ్లుకోల్పోయినవారికి బ్రిటనులో ఆశ్రయమిచ్చుటకు "నేషనల్ జాయింట్ కమిటీ ఫార్ స్పానిష్ రిలీఫు" వారికోరికపై బ్రిటిషుప్రభుత్వమువారు అంగీకరించిరి, ఫ్రెంచిప్రభుత్వమువారును ఆశ్రయమిచ్చు విషయమై ఆలోచించుచున్నారు.

ఈలోగా బిల్బావోనగరమునుగూడ విద్రోహులిట్లే ధ్వంసము చేయుదురేమోయను అనుమానము ప్రబలియున్నది. దానికైముందుగా బ్రిటిషుప్రభుత్వము ప్రాణసంరక్షణార్థము గైకొను చర్యయేమియని పార్లమెంటులో ప్రతికూలపక్షమువారడుగగా, ప్రభుత్వపక్షమున సమాధానమిచ్చుచు ఈడెనుగారు ఆవిషయమాలోచించుటకు వ్యవధినికోరిరి.

మే ౨వ తేదీనాటికి బెర్మియోరోపట్టణమును మెండికోపట్టణమును విద్రోహులు పట్టుకొనినట్లును, ఈరెండు పట్టణములనుండియు ౩ వేలమంది బాస్కుప్రజలు బిల్బావోకు పారిపోసాగినట్లును, విద్రోహులంతట ఇంకనుముందుకుజరిగి ౨ వేల అడుగులఎత్తుననున్న మానోస్పలియో పర్వతదుర్గమును పట్టుకొనినట్లును, ఇపుడు దినిమూలమున నంగూరియాకుపోవురోడ్డును వశపరచుకొనుట సులభమగుచున్నది. అంతటతో నాగక విద్రోహులు బిల్బావోకును, చిర్మిరియోకును రాకపోకలులేకుండచేసి, బిల్బావోకు ఉత్తరభాగమును ఆక్రమింపబూనిరి. ఇట్లు బిల్బావోచుట్టును ముట్టడిచేయదలచినట్లుండుటచే, బిల్బావోలోనుండి యుద్ధమందు పాల్గొనని బాలవృద్ధులనందరిని బయటకుపంపుటకు ఏర్పాట్లు చేయబడినవి. అట్టివారలను తమ ఓడలలో జాగ్రత్తగా తీసికొనిపోయి తమదేశములో తలదాచుకొనునట్లు చేయుటకు బ్రిటిషుప్రభుత్వమువారు అంగీకరించినారు. మరికొందరిని జర్మనుదేశమునకు పంపుటకేర్పాటు చేసికొనబడినది.

ఒర్మియోసీప్రకు గతశుక్రవారమునాడు ప్రభుత్వసేనలు వదలియుండెనుగదా! అక్కడికి ౨ వేలమంది విద్రోహసైనికులు రాగా వారలు బాస్కుసేనలనుండి చీలదీయబడిరి. అట్లుముట్టడివేయబడిన విద్రోహసైనికదళములో ఇటాలీయులు పలువురుండిరి. ఇటాలీయులు ఆచటినుండి సముద్రములోనికిపోయి ఆచటికి రెండుమైళ్లదూరముననున్న గోర్నికాను దాటుకొనిపోసాగిరి. వారట్లు పోవుచుండ బాస్కుసేనలు వారలపై మరతుపాకులనుండి గుండ్లవర్షము కురిపించుచుండెను. ముట్టడివేయబడినవారల సాహాయ్యమునకై సెసాస్టయినుండి పంపబడిన ఓడలు ప్రభుత్వసేనలచే కేసామూచికో వద్దనుండియే వెనుకకు తరుమగొట్టబడెను. బిల్బావోను ముట్టడివేయుటకై విద్రోహులు యత్నించుచుండ, మంగూరియాకు సుమారు ౫ మైళ్ళదూరమున డిమావద్ద బాస్కుసేనలు మహాపట్టుదలతో త్రిప్పివేయుచుండెను. ఆపోరాటము క్షీణమౌనట్లు చుట్టుపక్కలకూడ ఘోరయుద్ధము సాగుచుండెను.

బిల్బావోనుండి యుద్ధములో పాల్గొనని బాలస్త్రీవృద్ధులను బ్రిటనుకును, ఫ్రాన్సునకును కొనిపోవునపుడు విద్రోహులు వారలపై బాంబులువేయకుందురని జనరల్ ఫ్రాంకోగారు వాగ్దానమిచ్చునని బ్రిటిషుప్రభుత్వమువారు ఆశపెట్టుకొనియుండిరికాని, మే ౩వ తేదీనాటికి ఆయాశయంతయు భగ్నమయ్యెను. కావలసినచో కొంతప్రదేశమును తటస్థప్రదేశముగ నిర్ణయించి ఆచట ఇరుపక్షములవారలును బాంబులు ముట్టనివేయరాదని ఒప్పందము చేసికొనవలెనుగాని ఇట్టి ఒకపక్షమునకే వాగ్దత్తమే

౧౧ వ పేజి చూడుడు

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. Balakrishna Reddy